Reg No M 3152

# జమీన్ రైతు

ప్రతీ శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 ౬ సంచిక 12. | నెల్లూరు— 24-5-35 - శుక్రవారము | సం॥ చందా 4-0-0.

## ఆంధ్రరాష్ట్ర రైతుఋణవిముక్తిసభ

—(0)—

### 12 తేది బెజవాడలో సమావేశమగుట!

బెజవాడలో దుర్గావిలాసమునందు యీ నెల 12 తేదిన రా॥ సా॥ కల్లిచెట్టి అబ్బాయినాయుడు గారధ్యక్షతన జరిగెను. పల్లెటూరి రైతును పీల్చిపిప్పిచేయుచున్న రైతుఋణసమస్యను సంబంధించిన విషయములను రైతులు ఒక్కచోటను కూర్చి ప్రభుత్వమున కందజేయుటయే యీసభా పరమోద్దేశము. ఆహ్వాన సంఘాధ్యక్షులగు కామారి వెంకటాచలపతయ్యగారు స్వాగతమొసంగుచు మద్రాసు రాజధానిలో రైతులకు 150కోట్ల రూపాయల ఋణముకలదనియు, దీనికి సగటున నెలకు నూటికి రు 2 వంతున వడ్డీపడుచున్నదనియు, వ్యవసాయ శాఖవారి లెక్కల ప్రకారము చూచినను వ్యవసాయపు కర్చులుపోను రైతుకేమి మిగులుటలేదనియు, అందువలన ప్రభుత్వమువారు దీర్ఘకాలపుబాకీలమీద స్వల్పవడ్డీలతో కోఆపరేటివ్ బ్యాంకిలద్వారా అప్పు నిచ్చి రయితులను ఋణవిముక్తులను చేయవలెననియు చెప్పిరి.

శ్రీయుత వేమవరపు రామదాసుపంతులుగారు సభను ప్రారంభించుచు ఈక్రిందివిషయములను తెల్పిరి.

ధర్మ సూత్రములు.

గ్రామఋణసమస్యనుగూర్చి చర్చించునపుడు మనము మూడుధర్మసూత్రములను ముఖ్యముగా గమనింపవలయును.

(1) ఈచర్చలలో నివారణోపాయ సూచనలలో సాంఘిక, కుల, రాజకీయ ద్వేషములకు చోటీయరాదు.

(2) సమస్యా పరిష్కారమున ఋణదాత, ఋణగ్రస్తులిరువురి పట్లను నిష్పక్షపాతముగా న్యాయదృష్టితో వర్తించవలెను.

(3) దేశము సుభిక్షముగా నున్నకాలములలో గూడ రయితుకు పరపతియు, ఋణమును అవసరము గనుక, దానికి హాని కలిగియుండునట్లు న్యాయమైనఋణమును ఒప్పుకొన్నరీతిని తీర్చుట రయితుయొక్క ధర్మము. శక్తికిమించిన ఋణముచేయుటండి ఏతత్సమయమునుపాటించి సాధ్యమైనంతవరకు తీర్చుటకు ప్రయత్నింపబడెను. ఋణము శక్తిమీరనేగాక నీతిశాస్త్రము మీదకూడ ఆధారపడియున్నదని, ఋణవిమోచనమునకు స్వయంసహాయము నవసరమని మనము భావింపవలయును.

మూడు ప్రకరణములు.

ఈసమస్యను పరిష్కరింపగోరువారు దానిలో మూడుప్రకరణములున్నవని గుర్తింపవలెను.

(1) రైతునకు కావలసిన పరపతిని, పెట్టుబడిని కలిగించు ఋణము లేర్పరుపబడుట అవసరమే. అది అధిక వడ్డీలతో, నిరంకుశ షరతులలో గాక సులభముగ తీర్చదగు స్వల్పవడ్డీలమీద ఏర్పరచవలయును.

ఋణదాత ధనమిచ్చినందుకు కొంతలాభము పొందుట ధర్మమే అయినను, దానికొరకు బాకీదారుని జీవములను పీల్చిపిప్పిచేయుట దేశారిష్టకరము గావున దాని నరికట్టుటకు ప్రయత్నింపవలయును.

(2) ఆర్థికమాంద్యమువలన పంటలధరయు, తద్ద్వారా భూములధరలును తగ్గిపోవుటచే పూర్తిఋణము చెల్లించుటకు రైతుసమర్థుడుగా లేనందున కొన్ని అసాధారణ ఋణవిమోచన సాధనము లంగీకరింపవలయును.

ఈమాటను మనసునందుంచుకొని మనము ప్రణాళికను తయారు చేయవలెను.

### ఋణవిమోచనోపాయములు

రైతునకు పరపతి సంఘముల కన్న పరపతి నొసంగు సంస్థలు వేరులేవు. ఈ సంఘముల నుండియు, భూమి తనఖా బ్యాంకునుండియు స్వల్ప, మధ్యమ, దీర్ఘకాల ఋణములను తక్కువ వడ్డీలకు, న్యాయమైన షరతులతో పొందవచ్చును. కొత్తగా స్థాపింపబడిన రిజర్వు బ్యాంకులోని వ్యవసాయ పరపతి శాఖ రైతుల కుపయోగించు విధమున నేర్పరచి నడుపవలయును.

రైతులకువలయు పరపతియు, పెట్టుబడియు చాలాభాగము షాహుకార్లవలననే లభించుటవలన వారు వ్రాయు లెక్కలను, వారి వ్యాపార పద్ధతులను కట్టుదిట్టము చేయవలయును.

ఋణదాతలు వారిచ్చు అప్పునకు చేయువడ్డీ మొత్తమునకు హద్దుండవలయును. దామదుపట్ సూత్రము ప్రకారము అసలుకు మించి వడ్డీ మించరాదు. ఇతరదేశము లందువలెనే ఈసూత్రము మనలోనికి వచ్చునట్లు శాసనము సవరింపబడవలెను.

వివిధ ఋణములమీద వడ్డీరేట్లకొక పరిమితి యుండవలయును. తనఖా పత్రములపై తక్కువగను, ప్రామిసరీనోట్లపై మధ్యమముగను, చేబదుళ్లపై హెచ్చుగను నుండవలయును. ఈ వడ్డీలను గురించి ఆయా ప్రాంతములగల పరపతి సంఘములు తీసికొను వడ్డీకంటె హెచ్చుండరాదు.

సివిలు ప్రొసీజరు కోడ్‌లో రు 40 ల వేతనము కంటె తక్కువ పుచ్చుకొనువారి జీతము జప్తులోనుండి మినహాయింపవలెనని చెప్పబడియున్నది. పాటకపు జనులలో నెల 1-కి 100 రూపాయలకంటె తక్కువ సంపాదించువారి వేతనము జప్తు చేయరాదని లేబరు కమీషనరువారు సిఫార్సుచేసియుండిరి. ఆవిధముగానే రైతుభూములు, పశువులు, వ్యవసాయక వృత్తిలో వేతనము మీద పనిచేయువారికి గూడ వర్తింపవలయును.

అప్పుతీర్చుశక్తి కలిగియుండియు దుష్టచింతతో తన బాధ్యతను తప్పించుకొనగోరు అసత్యులనుగాక ఇతరులను అప్పు చెల్లింపజాలకయందులకు అరెస్టుచేసి జైయిలునకుపంపు పద్ధతి రద్దుచేయబడవలెను.

తన యాస్తినంతయు ఋణదాత అప్పునకప్పచెప్పి కాయకష్టమువలన జీవింపగోరువారికి ప్రస్తుతవిధానమునందు మోక్షములేదు. నేటి ఇన్సాల్వెన్సీచట్టము మామూలు రైతును తొందరలో ఋణవిముక్తుని చేయుటకు తోడ్పడనందున వ్యవసాయదారుల కమీషనువారు సూచించిన రూరలు ఇన్సాల్వెన్సీ చట్టమును వెంటనే నిర్మింపవలెను.

హెచ్చువడ్డీ కంట్రాక్టులను తగ్గించి, నిర్దుష్ట షరతులు తీసివేసి, న్యాయమైన పరిమితి విధించుటకు ప్రస్తుతమున్న శాసనములవలన సివిలుకోర్టుల కధికారము లేనందువల్ల ఋణస్తుల కష్టములు నివారించుటకు సివిలుకోర్టుల అధికారమును విస్తరింపవలయును.

పంటలు, పశువులు, వ్యవసాయపరికరములు మొదలగు రైతుయొక్క జీవనాధారములు రైతునుండి తీసివేయుట వలన ఆతని భూమి సాగుకాకపోవుటయేగాని రైతుకు నష్టమేగాని ఋణదాతకు లాభము లేదు.

అనేక కారణములవల్ల ఋణము హెచ్చిపోవుటచేత రైతు చెల్లింపలేని స్థితిలో నున్నాడు. ఆఋణమును రైతు శక్తికనుగుణముగా తగ్గింపవలయును. ఈవిషయమున ప్రభుత్వము వారిచటనే ఋణసమాధాన బోర్డులను నియమించి తద్ద్వారా పరిష్కారము చేయవలయును.

మన ప్రభుత్వమువారు కూడ ఇక్లే రామలింగంచెట్టిగారి ఋణసమాధాన చిత్తుచట్టమును శాసనముగా నిర్మింపవలయును.

సావుకార్ల వలెనే పరపతి సంఘములు కూడ హెచ్చువడ్డీలు, అదనపు వడ్డీలు వసూలుచేయుచున్నందున వానికి కూడ సమాధాన చర్యలు అవసరమే అగుచున్నది.

దుర్భరార్థిక వైపరీత్యముచే నేర్పడిన ఈపరిస్థితులలో రైతుకు కొన్నిరక్షణలవసరము, ధరలు పుంజుకొనుగానున్న కాలములలో భూములు వేలము వేయబడరాదు. మామూలు డిక్రీ అమల్లుకూడ నిదుమ కాలములందును, సమాధాన చర్యలు జరుగునపుడును నిలుపుదల కావలయును.

విశాల దృష్టితో పరిశీలించిన ఋణ సమస్య ఋణస్తునికి, ఋణదాతకు మాత్రమే సంబంధించినదికాదు. రైతు ఆర్థికముగా నిర్వీర్యుడగుచున్నందున భూమియు, దాని మూలమున పంటయు, తద్ద్వారా శక్తియు, తన్మూలమున వాణిజ్యమును నశించుచున్నది. ఋణము చెల్లింపవేంకున ఋణదాతల కసంతృప్తి కలుగుటచే సాంఘిక జీవనమున కలవర మేర్పడుచున్నది. అందువలన ఋణప్రదాతలగు పెట్టుబడిదారులును, ప్రభుత్వమువారును, దేశాభివృద్ధికొరకు రైతుఋణభారమును తగ్గించుటకు ప్రయత్నింపవలసియున్నది.

ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు సబ్జెక్టు సమావేశమైనది. తీర్మానాలుపపాదింపబడుటకు పూర్వము టంగుటూరు ప్రకాశం పంతులుగారు ఋణసమాధాన మార్గాలను గురించి యుపన్యసించిరి. తరువాత తీర్మానోపపాదకములు, చర్చలు జరిగెను.

తీర్మానములు

1. దివంగతులైన మునిస్వామినాయుడుగారి అకాలమరణమునకు విచారమును సూచించుచు, వారి కుటుంబమునకు సానుభూతిని దెల్పు తీర్మానము.

2. శాసనసభలో ఋణవిముక్తికి ప్రవేశపెట్టబడిన బిల్లును అవసరమగు సవరణలుచేసి న్యాయముచేసి అమలుజరుపవలెనని రామలింగంచెట్టిగారు ప్రతిపాదించిన తీర్మానము.

3. ప్రస్తుతపు రైతుల దుర్భరస్థితిని బాపుటకును, అనుచిత సంక్షోభములనుండి రైతాంగమును కాపాడుటకును మున్న ఋణభారమునుండి రైతులను రక్షించుటకును తగిన రైతుఋణవిముక్తి శాసనమును నిర్మించవలెననియు, అదినిర్మింపబడునంతవరకు

## నెల్లూరు.
### మునిసిపల్ మీటింగు

మునిసిపల్ మీటింగు గత 16 తేది సాయంత్రం వైస్ ఛేర్ మెన్ రెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమైంది. దీనిలో ప్రాముఖ్యం వహించవలె తీర్మానాలెన్నో ప్యాసయ్యాయి. వాటిలివదలి ప్రాముఖ్యంవహించిన విషయాల చర్చిస్తాం.

ఈ సంవత్సరం టవునులో ప్రైవేటు యిండ్లకిచ్చే కొళాయిల సంఖ్యగాని, పబ్లీకు కొళాయీల సంఖ్యగాని హెచ్చించ తలచుకున్నారు. అందువల్ల ఈ కంట్రాక్టు దార్లకు నాలుగుపావులు మిగల్తవి. వానికోసం యిరువురు కంట్రాక్టుదార్లు టెండర్లుపెట్టారు. వీరిద్దరు యింత వరకు ఒకపార్టీలో చేరినవారే, కాని యాచకోయాచక శ్శత్రుః అని పైసా కాడ ఇద్దరికి స్పర్థబైల్దేరింది. ప్రథములు అక్కన వెంకయ్యగారు, ద్వితీయులు యక్సు ఛేర్ మెన్ రావుసాహెబ్ గోవింద రెడ్డి పుత్రులు. టెండరు మొదటకిచ్చేదన్న విషయం కౌన్సిల్లో ప్రాముఖ్యం వహించింది. ఖాజా మొహిద్దీన్ సాహెబుగారు, అక్కన వెంకయ్యగారి కివ్వాలన్నారు. విశ్వనాధరావుగారు, బడీ వెంకటసుబ్బమ్మగారు, రెడ్డిగారికివ్వాలన్నారు. వాగ్వివాదాలు పెరిగాయి. ఇందులో లోయస్ట్ టెండరెవ్వరిదో కౌన్సిలువారికి తెలియలే. కాబట్టి వచ్చేవారికి వాయిదావేసినారు. ఈకధ విన్నవారికి కౌన్సిలర్ల స్వార్థపరత్వము, కంట్రాక్టులపిచ్చి తెలుస్తుంది. జిల్లాబోర్డు మెంబర్లు మొదలు మున్సిపల్ మెంబర్ల వరకు కంట్రాక్టులకధ ప్రాముఖ్యం వహిస్తున్నది. ఇందులో న్యాయమ్, తక్కువ టెండరుదారుకు కంట్రాక్టులు యివ్వడం ధర్మం. ఈమాదిరి కుక్కల కొట్లాటమాదిరి పోట్లాడడం అసభ్యంగాఉంది. వెనుక ఛేర్ మెన్ చేసిన వారి కొమారుడు టెండరు బెట్టడమేమిటి? వారి తండ్రిచేసిన సేవకు కొమారుడికి కంట్రాక్టునైనా యివ్వవలని కాన్వాస్ చేయడమేమిటి? ఇందుకోసరం రెండుపార్టీలు హోరాహోరిగా కొట్లాడమేమిటి? ఈచరిత్ర విన్నవారికి

## నమః, నమకపో,—

వచ్చే ఏప్రెలు నెలలోగాని, లేక మే నెలలోగాని నూతన ఒరిస్సా రాష్ట్రము నిర్మింపబడునని యు, 1936 ఆగష్టులోగాని, సెప్టంబరులోగాని ఇతర రాష్ట్రీయ శాసనసభలతో పాటు ఒరిస్సా శాసనసభకు గూడ ఎన్నికలు జరుగునని యు, నవంబరు మాసంలో మొదటి ఒరిస్సా శాసనసభ నియమింప బడునని యు, ముగ్గురు మంత్రులలో కల్లికోట రాజాగారును, పర్లాకిమిడి రాజాగారును మంత్రులుగా నియమింపబడెదరనియు తెలియుచున్నది.

* * *

మదుర జిల్లాయందలి కంభం కసువలో అండిపట్టి గ్రామమున మిగుల సంపన్నుడగు చిత్తంబర నాడార్ గారి పుత్రుడు మరణించెను. ఆయన భార్య ఎవరికిని తెలియకుండ అర్ధరాత్రి వేళలో చితివద్దకేగి పుత్రుని కౌగిట చేర్చుకొని, చితిమీద పడుండి మరణించెను.

* * *

జస్టీసు నాటకం ఎట్లాయుండేది అర్థం కాకుంటుందా? ప్రజలు ఎన్నుకొనేటప్పుడే ఈ తారతమ్యాలు గమనించి ఎన్నుకొంటేబాగు.

—హితవాది.

ఇంగ్లాండు బంగారు ప్రమాణముత్తరలిన నాటి నుండి యీనెల 18 తేది వరకు బొంబాయినుండి విదేశములకు ఎగుమతి చేయబడ్డ బంగారు మొత్తము విలువ రు 227,69,33,864 లు.

* * *

జర్మనీ దేశమందు ఒక ఆమె 30 శిశువులను కనెను. అందరును సజీవులైయున్నారు.

* * *

సిధివారి సమీపమందున్న సంఘలా బజార్ గ్రామమున ఒక మహమ్మదీయుని ఆవుకు రెండు కాళ్లమీద పుట్టినది.

* * *

జర్మనియందు సైన్యము నాశ్మీనించుటయును, శాంతిని బోధించుటయును, యుద్ధముచేయుట నిరాకరించుటయును, మహాపరాధములయి మరణదండనమునకు పాలగునటులు శాసనములు నిర్మింపబడుచున్నవట.

* * *

మాస్కో—నివాసియైన పోర్టరు భార్యకు ఇద్దరు మొగపిల్లలు, ఇద్దరుఆడపిల్లలు పుట్టిరి. ఒక్కొక్కరు 7 పౌన్లు మొదలు 8 పౌనులు బరువు కలిగి యుండిరి.

---

యీ నెల 21 వ తేదిని వియన్నానగరమున ప్రొఫెసరు డిమలుగారు సుభాష్ చంద్రబోసు గారికి జీర్ణకోశమున శస్త్రచికిత్స జరిపిరి. బోసు గారి స్థితి సంతృప్తికరముగ నేయున్నదని తెలియుచున్నది.

---


తరువాతఫిలిం:—చిట్టి తమ్ముడు. శకుంతల పాటల పుస్తకములు హాలువద్ద అమ్మబడును. వెల 1-కి రు 0—1—0.

త్వరలో:—హరిశ్చంద్ర తెలుగులో మాట్లాడేఫిలిం-అద్దంకి, పులిపాటి, శ్రీమతిపసుపులేటికన్నాంబ.

అరణ్యరాజు- టార్జాన్ స్నేహితుడు"



తెలుగులో మాట్లాడే ఫిలిం,

6—45 గం॥ దినమునకు రెండాటలు. 9—45 గం॥

22-5-35 మొదలు మొదటి వార ప్రదర్శనము.

ది న్యూటాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

(ముద్దులూలుకు క్రొత్తహాలులో)

# శకుంతల

డబల్ ఆర్. సి ఎ. మిషనులపై వినసొంపుగా ప్రదర్శింపబడును.

—ముఖ్యమైన పాత్రధారులు:—

దుష్యంతుడు:—నాట్యాచార్య బ్రహ్మశ్రీ, యడవల్లి సూర్యనారాయణగారు

విశ్వామిత్రుడు, విదూషకుడు } ఆంధ్రనాటక రంగోద్ధారక, నెల్లూరు నాగరాజరావుగారు

కణ్వుడు జెస్తవాడు } బ్రహ్మశ్రీ బాకురుపండ వెంకటరావుగారు (విశాఖపట్నం)

శకుంతల:——మిస్. సురభి కమలాబాయిగారు [మిస్ వెంకుబాయి కుమార్తె]

శారంగరవుడు:—బ్రహ్మశ్రీ, గుమ్మలూరి సూర్యనారాయణరావుగారు (నెల్లిమర్ల)

శారద్వతుడు:—బ్రహ్మశ్రీ, క. విఠల్ రావుగారు (విశాఖపట్నం)

టి. బాబురావు, మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్, ప్రొప్రయిటరు.

# రాయలసీమ క్షామనివారణనిధి

## ధనసహాయముకైవిజ్ఞప్తి.

కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం జిల్లాలలో చాల కాలాకాలములో చిత్తూరు జిల్లాలో మదనపల్లి, వాయల్పాడు తాలూకాలలోను అనావృష్టి కలుగుటవలన దారుణమైన కరవు కలిగినదని పత్రికలలో ప్రకటింపబడుచున్న వార్తల వలన అందరికి బాగుగా తెలిసియే యున్నది. ఈజిల్లాలలో అనావృష్టివలన కరవులు మిక్కిలి తరుచుగా కలుగుచుండును. 1876-78 లో [illegible] మిక్కిలి హెచ్చుగాను కరవులు [illegible].

[illegible]


లోకప్రసిద్ధియుగ్యారంటీయువ్వతగిన టి.యం. స్వామి అండ్ కంపెనీవారి

మద్రాసునశ్యము

సుగంధపరిమళనశ్యములను ఉపయోగింపుడు. ఘాటునందును, కమ్మదనమునందును, నూరడమునందును అతిశుద్ధముగాను మరియు 1వ నంబరు పొగాకుతో 25 సంవత్సరముల అనుభవముగల, మాఫాక్టరీలో చేయబడుచున్నందున, అన్నిటిలో నుశ్రేష్ఠమైనది:—

టి.యం. స్వామి అండ్ కో మద్రాసునశ్యపుశాల, సంతపేట, నెల్లూరు.






స్టౌ బీడి




ఒకసారి పీల్చి పొగాకుయందలి సువాసన గమనింపుడు.



పండ్లు కట్టబడును

డాక్టర్

యం. కె. కోదండరామరెడ్డిగారి

దంతచికిత్సాలయము,

ట్రంకురోడ్డు, నెల్లూరు.



ఆహారమును బాగుగా నమలుడు! [illegible] పొందుడు! ఆరోగ్యమును పొందుడు! [illegible] దంతములను పూర్తిగా గాని [illegible] కట్టించుకొని, సౌందర్యమును పొందుడు.

సౌందర్యమే సౌఖ్యము.

[illegible]

డి. [illegible], మద్రాసు.





డోంగ్రేగారి బాలామృతము

బలహీనమైనబిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను, ఆరోగ్యము నిచ్చును.

అన్నిస్థలములందు దొరకును.

ప్రొప్రయిటర్సు:—

కె. టి. డోంగ్రే అండ్ కో.,

గిర్‌గాం — బొంబాయి.


నెల్లూరు జిల్లాబోర్డు [illegible] 28—5—35 తేదిన జరుగును.

# మాతృభూమియగు భరత ఖండము స్థితి.

హిందూదేశము యొక్క మొత్తము విస్తీర్ణము 18 లక్షల చదరపు మైళ్లు. దీనిలో 11 లక్షల చదరపు మైళ్లు బ్రిటిషువారి సంపూర్ణాధీనమును మిగిలిన 7 లక్షల చదరపు మైళ్లు స్వదేశ సంస్థానాధీశుల పరిపాలనమును గలదు. మొత్తము జనసంఖ్య యించుమించుగా 35 కోట్లు. 10 కోట్లు స్వదేశ రాజ్యములందును మిగిలినవారు బ్రిటిషు రాజ్యములందును గలరు:—

మనదేశమున పల్లెలు పట్టణముల మొత్తము సుమారు 6,90000. ఇందులో 685900 గ్రామములు. మిగిలినవి పట్టణములు. హిందూదేశమందలి మొత్తము గ్రామముల సంఖ్య 68) లక్షలు. 1 లక్షకన్న ఎక్కువ జన సంఖ్యగల పట్టణములు 38 యున్నవి.

## వృత్తులు.

మన దేశమందలి జనులలో 100-కి 75 గురు కేవలము వ్యవసాయముపై నాధారపడియున్నారు. 10 మంది పరిశ్రమల మూలమున, 8 మంది వర్తక వ్యాపార మూలముగా మిగిలినవారు ఇతర మార్గములవలనను జీవనము చేయుచున్నారు. ప్రభుత్వ సంరక్షణ వలన జీవనము చేయువారు 100-కి 15 గురు చొప్పున గలరు.

## మతములు.

హిందూదేశము నందలి జనులలో రమారమి 25 కోట్లు హిందువులును 7 కోట్లు మహమ్మదీయులును 60 లక్షలు క్రైస్తవులును ఇంకను మరి కొన్ని మతములవారును యున్నారు.

## భాషలు.

హిందూ సామ్రాజ్యమందంతట 222 భాషలు మాట్లాడుచున్నారు. వీనిలో హిందీ మాట్లాడు వారి సంఖ్య 12 కోట్లును, వంగభాష 5 కోట్లును, ఆంధ్రము 3 కోట్లును, అరవము 99 లక్షలును. కన్నడము 125 లక్షలును పంజాబీ 90 లక్షలు, గుజరాతీ 100 లక్షలు మళయాళము 90 లక్షలు మాట్లాడుచున్నారు. ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్ర నిర్మాణమునుగావించు కొనజాలక పోవుట దురదృష్టము.

## విద్యావ్యాప్తి.

హిందూదేశమున విద్యాభివృద్ధి పురుషులలో 1000-కి 150 మందియు స్త్రీలలో 1000-కి 25 గురును చదువను వ్రాయను గలరు. చూచితిరా! మహమ్మదీయులలో ప్రతి పదునైదుగురిలో ఒకరు మాత్రము చదువను వ్రాయను గలరు. మనదేశమునందలి సకలజాతి మత పురుష స్త్రీలలో 30 లక్షలు మాత్రమే ఆంగ్లభాషా పరిచయము గలిగి యున్నారట.

## జననమరణములు.

1000 జనులకుగల చోట ప్రతియేట నించుమించుగా 33 గురు చొప్పున జననమొందుటయు 30 చొప్పున మరణించుటయు సంభవించుచున్నది. జననమరణములు మొత్తముమీద చూచిన కాలము జరుగు కొలది మరణములే ఎక్కువగునని తెలియుచున్నది. ఇందులో కాలమునందు కొలది శిశుమరణములు ఎక్కువగుచున్నది. శిశు మరణములు ఇంగ్లండులో 1000 కి 75 చొప్పునను జపానులో 130 చొప్పునను యునైటెడ్ స్టేట్సులో 85 చొప్పునను మనదేశములో 185 చొప్పున గలుగుచున్నవి. మనదేశములో శిశుమరణములెక్కువగా నుండుట విచారించి చూడగా, అతిబాల్య వివాహములు, దరిద్ర దేవతే ముఖ్య కారణములు. పెలలకువుడే ఎక్కువగా మరణించుచున్నారు.

## వితంతువులు.

ఇంగ్లండులోగల స్త్రీలలో 1000కి 75గురు వితంతువులగుచున్నారు. మన దేశమునగల స్త్రీలలో 1000-కి 180-కి పైగా వితంతువులుగానున్నారు, ఆహా! భరత ఖండవనితల దౌర్భాగ్యము!

## ఎగుమతి.

ప్రత్తి, కిర్సనార, ధాన్యము, తేయాకు, సుగంధ ద్రవ్యములు. మొత్తమున్ని కలిసి 350 కోట్ల రూపాయలవి విదేశములకెగుమతి యగుచున్నవి 225 కోట్లు.

## ప్రసిద్ధ సంఘములు.

మన దేశమున ప్రసిద్ధికెక్కిన సంఘములనేకములున్నవి.

(1) భారత వర్తకుల సంఘము (2) యువజన భారత క్రైస్తవ సంఘము. (3) పూనా సేవాసదనము (4) మితవాద సంఘము (5) ముస్లిం రక్షణము (6) నేషనల్ ముస్లిం సంఘము (7) మాలవ్యాగారి స్థాపించిన హిందూ మహాజనసభ,

(8) ఇండియన్ నేషనల్ కాంగ్రెసు. దాదాభాయి నౌరోజీ మహాశయుని చే స్థాపింపబడెను. యీసంఘమునకు ఎక్కువ ప్రాబల్యము, ప్రాముఖ్యము గలదు. ఇవిగాక యింకను నేక సంఘములున్నవి.

భగవంతుడీ సంఘముల ఐకమత్యము గలుగజేసి దేశ సౌభాగ్యము నిరంతరము వృద్ధిగాంచునట్లు చూచుచు హిందూదేశ పూర్వపు ఔన్నత్యము ప్రసాదించుగాక! గ్రామ పునర్నిర్మాణ మహాపథమునకు ప్రజాదుల నేర్పరచుగాక!

పి. జి. స్వామి.

# మోపాడు ప్రాజక్టు రైతు మహాసభ.

1935 సంవత్సరం మే నెల 16 తేది యీజిల్లాలోని మోపాడు ప్రాజెక్టు క్రింద నీరుపొందుచుల ఆరేడు గ్రామముల రైతులు కంభాలదిన్నె గ్రామములో సుమారు 900 మంది రైతులు సమావేశమై మ॥రా॥శ్రీ గునూటి వెంకటప్ప నాయుడుగారి అధ్యక్షత క్రింద మహాజన సభ జరిపి యీ క్రింద సమూచుపరచిన తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించడమైనది.

(1) మోపాటి ప్రాజెక్టు అన్ని గ్రామముల వారు, యిరిగేషన్ బోర్డును తక్షణమే స్థాపించి గవర్నమెంటులో రిజిస్టరుచేయించుకునే వ్యవహార్యములో కొంతమంది మెంబర్లను యెన్నుకోవడమైనది.

(2) ప్రాజెక్టు అన్ని గ్రామములవారు అందరును యెల్లప్పటికిన్ని ముందుగ సైరుకు జూన్ నెల 15 తేది మొదలు నీరువదలునట్లు గవర్నమెంటు వారిని ప్రార్థించవలసినట్లు ఏకగ్రీవముగా ఆమోదించడమైనది.

(3) తిరిగి 1-6-1935 తేదీన్ని చింతలదేవి గ్రామంలో యీయెన్నుకోబడిన మెంబర్లతోటి సభజరుప తీర్మానించడమైనది.

(4) యీప్రాజెక్టుకు తగినంత నీటి సప్లయి లేనందున పిల్లాపేరి కాల్వను త్వరలో అమలులోకి తెచ్చునట్లుగా గవర్నమెంటువారిని ప్రార్థించడమైనది.

ఒకవిలేఖరి.


## నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)
### సిన్హా ప్రభువుగారి ప్రశంస.

లండను,
5 సెప్టెంబరు 1934

ది మేనేజింగు ఏజెంట్లు,
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెని (లిమిటెడ్.)
12 మిషన్‌రో, కలకత్తా.

అయ్యా,

నాస్వంత జీవిత భీమా పాలసీ నెం నెం 6249 యల్. పి పూర్తి కాగానే, వాగ్దానము చేయబడిన మొత్తము యతి త్వరితముగా కలకత్తా నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారిచే తీర్మానింపబడినదని తెలుపు మిగుల సంతోషముగా నున్నది. ముఖ్య కాగితములను వారికి పంపినవెంటనే రు 10,000లు చెక్కు నాకు చేరినది. నాపాలసీ అమలులోనున్న కాలములో కంపెనీవారు నాయెడల కనబరచిన మర్యాదను నేను చాలా మెచ్చుకొను చున్నానని తెల్పుటకు నాకు సంతసముగ నున్నది.

ఇట్లు,
(సం) సిన్హా ఆఫ్ రాయిపూర్

వివరములకు:—

సబ్ ఆఫీసు, యమ్. రామారావు,
కెనాలుకట్టరోడ్డు, ఆర్గనైజరు,
బెజవాడ. ఆత్తితోట అగ్రహారం, నెల్లూరు.
1011 సుల్తానుబజారు, హైదరాబాదు. టి. వి. రాఘవయ్య,
సెక్రటరి.

మద్రాసు రాజధాని (స్వదేశి సంస్థానములుచేరి)
334, తంబుశెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు

## ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

8, తంబుచెట్టివీధి, మదరాసు.

### అభివృద్ధి

| | | |
|---|---|---|
| చేరినవ్యాపారము | రు. | 27,00,000 |
| పూర్తిచేసిన వ్యాపారము ... | ,, | 20,00,000 |
| దాదాపు ఆస్తులు ... | ,, | 2,00,000 |
| గవర్నమెంటు వద్ద దీవాలపెట్టుబడి | ,, | 95,000 |
| చెల్లించిన క్లెయములు (ఇండస్ట్రియల్) స్కీములు. | ,, | 2,50,000 |

"కంపెనీ నిర్వహణ చాతుర్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు" అని ఆక్చ్యుయరీ కె. బి. మాధవగారు ప్రశంసించి యున్నారు.

ధారాళమైన కమీషను జీతముపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యమ్ యస్ ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు ఏజంటు.


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటరామానాయుడు, జమీన్ రైతు ప్రెస్, గాంధిపాళెం, నెల్లూరు.